# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి :02 సంచిక :61 బుధవారం 26-11-2025 పేజీలు:4 వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## క్రైం కౌంటర్ దినపత్రిక నూతన కార్యాలయన్ని ప్రారంభించిన డి ఎస్ పి - ఎం.హనుమంత రావు











**సమాజం లో జర్నలిస్టుల 'పాత్ర కీలకం' అంటూ సూచనలు చేసిన డి ఎస్ పి..!**

ఏపీ,పల్నాడు జిల్లా(క్రైం కౌంటర్ డెస్క్): ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి గత పదేళ్లుగా సమాజన్ని చైతన్య%శీ% చేస్తూ ప్రజాదరణ పొందనా క్రైం కౌంటర్ దినపత్రిక, నూతన రాష్ట్ర కార్యాలయన్ని సత్తెనపల్లి మరియు నర్సరావుపేట ఇంచార్జి డి ఎస్ పి ఎం. హనుమంతరావు ముఖ్య అతిథి గా పాల్గొని మంగళవారం నాడు ప్రాంభించారు. పత్రిక సీఈఓ ఎడిటర్ 'కే వరప్రసాద్' పుష్పగుచం అందచేసి వేదంపండితుల ఆశీర్వచనలతో డి ఎస్ పి హనుమంతరావు కు స్వాగతం పాలకగా నూతన కార్యాలయన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు డి ఎస్ పి హనుమంతరావు. అనంతరం ప్రారంభోత్సవ కారిక్రమంలో సభనుద్దేశించి మాట్లాడిన డి ఎస్ పి నేటి సమాజం లో జర్నలిస్టుల పాత్ర కీలకం అని వారు సేకరించిన వార్తలను విశ్లేశించినప్పడే ఖచ్చితంమైన సమాచారం మరియు వివరణ లభ్యం అవుతుందని తద్వారా పాత్రికేయులు మరియు పత్రికకు మంచి గుర్తింపు వస్తుందని సూచించారు.సమాజంలో కీలక పాత్ర పోషించే మీడియా వ్యవస్థ కార్యాలయాన్ని ప్రారంభించటం తనకేంతో సంతోషంగా ఉందని క్రైం కౌంటర్ దినపత్రిక రానున్న రోజుల్లో ప్రజలకి మరింత దెగ్గర అవ్వాలని ఆకాంక్షిస్తూ పత్రిక సీఈఓ ఎడిటర్ కే వరప్రసాద్ కు ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతన కార్యాలయం ప్రారంభోత్సవ%శీ% సందర్బంగా డి ఎస్ పి ఎం. హనుమంతరావు చేతులమీదుగా ఎడిటర్ కే వరప్రసాద్ '2026 నూతన సంవత్సరం డైరీ' ని ఆవిష్కరించారు.అనంతరం ఎడిటర్ కే.వరప్రసాద్ మాట్లాడుతూ తన ఆహ్వానన్ని మన్నించి విచ్చేసిన డి ఎస్ పి హనుమంతరావు కు ధన్యవాదలు తెలిపారు.2015 సంవత్సరం లో ప్రారంభ%శీ%మైనా నాటి నుండి సమస్థ విలేఖరులు కృషి మరియు పట్టుదల తో పని చేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తుసుకువెళ్లి ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం అన్నా నినాదాన్ని సుస్థిర పరిచరని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కృషి చేస్తానని సీఈఓ, ఎడిటర్ కే.వరప్రసాద్ తెలిపారు.అలాగే సభ అధ్యక్షలు క్రైం కౌంటర్ దినపత్రిక రాష్ట్ర బ్యూరో చీఫ్ సల్మాన్, పల్నాడు జిల్లా బ్యూరో రవి కుమార్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గున్న డి ఎస్ పి హనుమంతరావు కు మెమొంటం ను బహుకరించారు.ఈ కారిక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన పొలేష్,మరియు సమస్థ సిబ్బంది కి వరప్రసాద్ అభినందనలు తెలిపారు.ఈ కారిక్రమంలో మీడియా మిత్రులకు-అధికారులు మరియు శ్రేయభిలాషులు పెద్ద ఎత్తున్న పాల్గొని కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేశారు.

## 110 మొబైల్ ఫోన్లను తిరిగి అందజేత...

**మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు - సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 110 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేత... జిల్లా ఎస్పీ జానకి**





క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - మహబూబ్ నగర్: టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొత్తం 110 మొబైల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ సెంట్రల్ ఎంప్లాయిమెంట్ ఐడెంటి రిజిస్ట్రేషన్ సహకారంతో ట్రేస్ చేసి, ఈరోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో బాధితులకు జిల్లా ఎస్పీ డి. జానకి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూసి ఈ ఐ ఆర్ పోర్టల్ ఎలా పని చేస్తుంది, మొబైల్ ఫోన్ కోల్పోయిన వెంటనే ఐఎంఈఐ నంబర్ ఆధారంగా ఎలా బ్లాక్ చేయాలి, ట్రేస్ చేయాలి, మరియు తిరిగి యజమానికి చేరే ప్రక్రియ ఎలా జరుగుతుందో ప్రజలకు వివరించారు. సి ఈ ఐ ఆర్ వ్యవస్థ దేశవ్యాప్తంగా మొబైల్ ట్రాకింగ్‌ను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చిందని తెలిపారు.అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా ప్రతి పౌరుడు డిజిటల్ సురక్షపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనవసరమైన లింకులు ఓపెన్ చేయకూడదని, తెలియని నంబర్లకు పంపే ఓ టీ పీ లు, యు పి ఐ పిన్, బ్యాంక్ వివరాలు ఎప్పటికీ షేర్ చేయకూడదని, ఫేక్ యాప్స్ మరియు ఫిషింగ్ లింకుల నుండి దూరంగా ఉండాలని, ఫేస్ బుక్ మరియు ఇన్స్టాగ్రామ్ లలో లోన్స్ ఇస్తామని అనవసరమైన లింకులు క్లిక్ చేయకుండా బ్యాంక్ ల ద్వారా నేరుగా వెళ్లి తీసుకోవాలని తెలిపారు.తమ మొబైల్ దొరుకుతుందని ఊహించలేదని భావించిన పలువురు లబ్ధిదారులు మొబైల్ ఫోన్ తిరిగి అందుకోవడంతో జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల స్పందనను తెలుసుకునేందుకు సి ఈ ఐ ఆర్ సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్పీ సిసి రామ్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐ కృష్ణయ్య, ఐటీ సెల్ ఎస్ఐ రవి, టూ టౌన్ ఎస్ఐలు, ఐటీ సెల్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పటేల్ 150 వ జయంతి యూనిట్ మార్చ్

**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా యూనిట్ మార్చ్ ( జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమం.)**

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 25 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల బాయ్స్ హై స్కూల్ ఆవరణలో జరిగిన యూనిట్ మార్చ్ కార్యక్రమమునకు కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిదని, జాతీయ స్థాయిలో జరిగే యూనిటీ మార్చ్ లో ప్రతి ఒక్కరూ కూడా పాల్గొనాలని అని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా జిల్లా యంత్రాంగం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కోదాడ జడ్పీ హెచ్ ఎస్ మైదానంలో ఏర్పాటు చేసిన "సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎం ఈ ఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా విక్షిత్ భారత్ ఏ2047 లక్ష్యాన్ని సాధించ వచ్చని తెలిపారు. అలాగే జిల్లా యువజన అధికారి, మై భారత్ కో ఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ, యువత ఆలోచనలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన వెంకటేష్, నామినేటెడ్ ఇంచార్జ మన్మథరెడ్డి, వి శ్రీనివాసులు, జెడ్ పి హెచ్ ఎస్. ఉపాధ్యాయులు, విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆత్మనిర్భర్ భారత్ ప్రమాణం విద్యార్థులతో చేయించారు. యూనిట్ మార్చ్ జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ స్కూల్ నుండి బయలుదేరి రంగా థియేటర్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిట్స్ కళశాల ప్రిన్సిపాల్ గాంధీ, మై భారత్ స్టాఫ్ నాయక్, మధు, సంపత్, సైదవాలి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, విద్యార్థులు, విద్యార్థినిలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఇన్‌స్పెక్టర్ ఉపేందర్‌ను అభినందించిన సైబరాబాద్ సీపీ....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి సైబరాబాద్: -
సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ లో ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న జె. ఉపేందర్, ఈఓ డబ్ల్యూ డీసీపీ ముత్యంరెడ్డితో కలిసి ఈరోజు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చి కేంద్ర హెూమ్ మంత్రి దక్షత అవార్డును అందుకున్న ఇన్స్పెక్టర్ ఉపేందర్ ను సీపీ అభినందించారు.సైబరాబాద్ ఈ ఓ డబ్లు ఇన్‌స్పెక్టర్ జె. ఉపేందర్ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక కేంద్ర హెూమ్ మంత్రి దక్షతా అవార్డు%-% 2025కు ఎంపికయ్యారు. భారత తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా (అక్టోబర్ 31)న ఈ పురస్కారం అందుకున్నారు.హత్య కేసుల దర్యాప్తులో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ తొమ్మిది మంది నేరస్తులకు శిక్షపడేలా చేసిన ఇన్స్పెక్టర్ ఉపేందర్, అసాధారణ దర్యాప్తు నైపుణ్యం, అంకితభావం, న్యాయ పరిరక్షణ పట్ల నిబద్ధతను కనబరిచినందుకు ఈ అవార్డును అందుకున్నారు.



క్రైమ్ కౌంటర్

బుధవారం 26 నవంబర్ 2025

## పాత సామాన్ల వేలం...

మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయం లో పాత సామాన్ల వేలం...




జిల్లా ఎస్పీ జానకి ఐపిఎస్


క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - మహబూబ్ నగర్ జిల్లా 26 నవంబర్ 2025 ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, కవాతు మైదానం ప్రాంగణంలో పాత సామాన్ల వేలం నిర్వహించబడనున్నట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలంలో పాత కంప్యూటర్లు, యుపిఎస్లు, ప్లాస్టిక్ లాటిస్, డ్రాగన్ లైట్స్, నెట్ కేబుల్స్, ఇనుప బీరువాలు మరియు ఇతర పాత సామాన్లు వేలం వేయబడనున్నాయి.వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల బిడ్డర్లు వివరాలకు ఆర్ ఐ స్టోర్ స్టోర్ కృష్ణయ్య ఫోన్: 8712659328 ను సంప్రదించవచ్చు.ఆసక్తి గల బిడ్డర్లు తప్పకుండా వేలంలో పాల్గొనాలని కోరారు.

## కుటుంబాలకు ఆర్థిక సహాయం...

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తోటపల్లి గ్రామం,తర్నికల్ గ్రామం,కల్వకుర్తి:- సోమవారం కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామం, బచ్చలకూర గెలవమ్మ , తోటపల్లి గ్రామానికి చెందిన ఆయిల దశరథం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు . మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రెండు గ్రామాల మృతుల కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ళ సురేష్ గౌడ్, కంపిల్లా భీమ్,దారమోని గణేష్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి,వర్కర్ల దేవయ్య, ఐలా శేఖర్ గౌడ్, ఈశ్వ-రయ్య, వెంకటయ్య, మల్లేష్, రత్నం, కృష్ణయ్య, దేవయ్య, గోపాల్, మల్లయ్య, మల్లేష్, సంజీవ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన....



నూతన ఎస్పీ డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్కర్నూల్ జిల్లా: - నాగర్ కర్నూల్ జిల్లా కీ నూతన ఎస్పీగా వచ్చినటువంటి డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ ని పుష్పగుచ్ఛమిచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా...

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 14 ఫిర్యాదులను స్వీకరించిన.... జిల్లా ఎస్పీ డాక్టర్ పాటిల్ సంగ్రామ్ జి సింగ్.....




క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా:- సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ పాటిల్ సంగ్రామ్ జి సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 11 భూమికి సంబంధించిన,02 తగు న్యాయం గురించి, 01 భార్యాభర్తల గొడవలు అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ డాక్టర్ పాటిల్ సంగ్రామ్ జి సింగ్ తెలియజేశారు.

## స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు

చిలుకూరు కాలవోడ్డు శ్రీ అభయాంజనేయ స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు, మరియు అన్నదాన కార్యక్రమం.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. నవంబర్ 25 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో గల కాలవోడ్డు శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మార్గశిర మాసం మంగళవారం రోజున ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిలుకూరు మరియు పరిసరాల గ్రామ ప్రజలు, భక్తులు అనేక మంది పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, ఆకు పూజలు, నిర్వహించినారు. ఈ సందర్భంగా కోదండ రామాపురం వాస్తవ్యులు చల్ల శ్రీనివాసరావు - శ్రీదేవి దంపతులు మరియు ఆలయ కమిటీ వారి సహాయ సహకారాలతో స్వామివారి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించినారు. ఈ అన్నదాన కార్యక్రమంనకు సహకరించిన వారికి ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు చెంచా పట్నం రజనీకాంత్ ఆచార్య వారికి, స్వామివారి మెమెంటో, దేవుని ప్రసాదం అందించి దివ్య ఆశీస్సులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కట్టెకోల చంద్రయ్య, గోగుల వీరభద్రం, కోడారు శ్రీనివాస్, చేపూరి గోపయ్య, కోల వెంకటమ్మ, లక్ష్మి, రోజా భవాని, మంగమ్మ, మరియు గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. మరియు ప్రతివారం అన్నదాన కార్యక్రమమునకు సహకరించేవారు ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు ని మరియు కమిటీ సభ్యులను సంప్రదించగలరు. వారి ఫోన్ నెంబర్. 8074637630.

## వెయిట్ లిఫ్టింగ్ లో కె ఆర్ ఆర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ.




క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 25 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణములో గల కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల కు చెందిన బిఎ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కాకాని విజయ, బిప మొదటి సంవత్సరం చదువుతున్న వాంకుడోత్ గౌరీ లు తెలంగాణలోని హనుమకొండలో నవంబర్ 23న జరిగిన 11వ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీలో జూనియర్స్ విభాగంలో బహుమతులు సాధించి ప్రతిభ కనపరిచారు. వి గౌరీ ద్వితీయ బహుమతి కె..విజయ తృతీయ బహుమతి సాధించారు. బహుమతులు పొందిన విద్యార్థినులు ఇద్దరినీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసరాణి, కళాశాల పిడి పి. ఫ్రాన్సిస్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ ఎమ్ రఫీ, ఎ. రాజు లు పాల్గొన్నారు.

## దళితుల భూముల్లో డ్రైనేజీ నిర్మాణం సరికాదు.

డ్రైనేజీ నిర్మాణం పనులను నిలిపివేయాలి... డ్రైనేజీ నిర్మాణ పనులు ఆపాలంటూ వినతిపత్రం అందజేత... ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతా బాబు మాదిగ.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 25 ( గురునాథం జిల్లా బ్యూరో) :-సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డు చెరువు సమీపంలో మున్సిపాలిటీ అధికారులు దళితుల భూముల్లో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం సరికాదని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మేనేజర్ ను కలిసి సమస్యను వారికి వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఇచ్చిన మాన్యం పట్టాలతో దళితులు సాగు చేసుకుని ఉపాధి పొందుతున్నారని అదేవిధంగా పక్కన ఉన్న పట్టాభూమి కలిగిన ఇతరుల ప్లాట్ ల మధ్యలో నుండి డ్రైనేజీ నిర్మించే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. రోడ్డు కు ఇరుపక్కల నిర్మిస్తే ఎవరికీ ఎటువంటి అభ్యంతరం ఉండదని తెలిపారు. వెంటనే కలెక్టర్, ఆర్ డి ఓ, కమిషనర్ జోక్యం డ్రైనేజీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశా జరు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వారి వెంట ఈశ్వర్ ముస్లిం మైనార్టీ నాయకులు అన్ను, చింత సహదేవ, రాంబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి

క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు నవంబర్ 25 :- సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో జరిగిన తపస్ మండల మండల సర్వసభ్య సమావేశంలో తాటికొండ రవీందర్ రెడ్డి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 2004 కి ముందు ఉన్న పాత పెన్షన్ పథకాన్ని అందరూ ఉపాధ్యాయులకు పునరుద్ధరించాలనీ అన్నారు రిటర్మెంట్ అప్పుడు పూర్తి డబ్బు ఇవ్వకపోవడం, మార్కెట్ రిస్క్ వుండటం వల్ల ఇది పూర్తి నమ్మదగినది కాదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎస్ బొత్తల పాలెంలో పనిచేస్తున్న పూల సింగ్ మండల అధ్యక్షులు గా, జడ్పీహెచ్ఎస్ జాన్ పహాడ్ లో పనిచేస్తున్న వనం శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు దొంతగాని శ్యాంప్రసాద్ తెలియజేశారుహా



## స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు

ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంది.... ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. నవంబర్ 25 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో రైతులు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, వారిని దృష్టిలో పెట్టుకుని రైతులు పండించే ప్రతి గింజను మద్దతు ధర వచ్చేంతవరకు నిల్వ చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఇబ్బందికి గురికాకుండా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి కావలసిన దాన్యం నిలువ గోదాములను సుమారు 38.50 లక్షల రూపాయల నిధులతో మన తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో స్థానిక శాసన సభ్యురాలు అయిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం తన నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని వారిని దృష్టిలో పెట్టుకొని వారి కొరకు నూతనంగా నిర్మించు కొని ఏర్పాటు చేసిన ధాన్యం నిలువ గోదాముల ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి సమక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో 38.50 లక్షల రూ-పాయల నిధులతో నూతనంగా నిర్మించిన గోదాములను స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యములను గోదాములలో నిల్వ ఉంచుకొని ప్రభుత్వం నిర్మించిన గోదాములను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో నిధులను మంజూరు చేసి గుడిబండ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మహిళలకు మహిళా శక్తి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మహిళలకు అనేక సమక్షేమ పథకాలు అందజేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ ఓరిగంటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, ఇర్ల నరసింహ రెడ్డి, జిల్లా సహకార శాఖ ఆఫీసర్ పాల్వాయి ప్రవీణ్ కుమార్ ఏఆర్ పద్మజ, కోదాడ ఎం డి సి సి బ్యాంక్ మేనేజర్ కృష్ణ, నాగిరెడ్డి, ఎస్ కే ఖాజామియా,ఎండి రఫీ, ఎండి బాహూద్దన్ ,హసన్ హాలీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చత్త చాటిన చిలుకూరి యువకుడు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు, నవంబర్ 25 ( దొంతగాని సైదులు మండల రిపోర్టర్) :- ఈ నెల 21, 22, 23 తేదీలలో వరంగల్ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ మెన్ మరియు వుమెన్ యూత్ బాయ్స్ మరియు గర్ల్స్ పోటీలలో సీనియర్, జూనియర్ రెండు విభాగాలలో 110 కేజీల కేటగిరీలో క్లీన్ అండ్ జర్క్ 245 కేజీల బరువు ఎత్తి రాష్ట్రంలో రెండు మొదటి స్థానాలు సాధించి రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకొని ఫిబ్రవరి 2026 ఉత్తర ప్రదేశ్ లో జరగబోయే నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి యశ్వంత్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించి నీకు భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న నా దగ్గరకు డైరెక్ట్ గా రమ్మని ప్రోత్సహించడం జరిగినది. ఇట్టి మెడల్స్ బహూకరణ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కె. ఆర్ నాగరాజు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకిరి శృతి రావు, జనరల్ సెక్రెటరీ వెంకటరమణ, జాయింట్ సెక్రెటరీ హనుమంతు రాజు, వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి, ఇంకా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రెసిడెంట్లు కార్యవర్గ సభ్యులు, కోచ్ లు పాల్గొనడం జరిగింది.

## మంత్రి ఉత్తమ్ - పద్మావతి రెడ్డి దంపతులకు పాలాభిషేకం.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, లక్ష్మీపురం. నవంబర్ 25 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- షాది ఖానాకు రెండు ఎకరాల స్థలం మరియు నిర్మాణము ఈద్గా నిర్మాణాలకు కలిపి ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం చేస్తున్న ముస్లిం నాయకులు. ముఖ్యంగా షాది ఖానా నిర్మాణం అనేది కోదాడ నియోజకవర్గం మరియు కోదాడ టౌన్ మైనారిటీల కల ఎన్నో సంవత్సరాల నుండి కంటున్న కల కలగానే మిగిలిపోతున్నది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిక స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి చొరవతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే స్పందించి ముస్లిమ్స్ కు షాది ఖానా అనేది ఎంతగానో అవసరమని మంజూరు చేయించిన ఘనత వారికి దక్కుతుందని అన్నారు. నిధులు మంజూరు చేయించినందుకు వారికి ముస్లిం సోదరులందరూ ఇప్పటికీ, ఎప్పటికైనా రుణపడి ఉంటారని పలువురు అభినందనలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం పరుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మైనార్టీలకు పెద్దపీట వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ టౌన్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎస్.కె. ముస్తాఫా, కోదాడ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె. బాబా, మాజీ కౌన్సిలర్ ఎండీ. రెహన, ఉద్దండ్, యూత్ నాయకులు ఎస్.కె. మహమూద్, ఎస్.కె. అజీమ్, ఎస్.కె. కమల్, ఎస్.కె. జానీ, ఎస్.కె. అబ్దుల్ రహీం, ఎస్.కె. నాగు లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com